తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలి

భూపాలపల్లి అర్బన్: పట్టణంలో 280 సర్వే నంబర్‌లో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట పట్టాలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.







గ్రామాల అభివృద్ధే కేసీఆర్ ధ్యేయం

● ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

మొగుళ్లపల్లి: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ముల్కలపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని, రైతు వేదిక, శ్మశాన వాటికలను ఆయన ప్రారంభించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో వారి దూరదృష్టితో రాష్ట్రంలోని అన్ని గ్రామాలు ఎంతో అభివృద్ధి జరుగుతున్నాయన్నారు. గ్రామంలో రోజు శుభ్రంగా ఉండేలా గ్రామ పంచాయతీ సిబ్బందిని ఏర్పాటు చేసుకున్నారు. ప్రతి 5000 వేల ఎకరాలు ఒక రైతు వేదిక ఏర్పాటు చేసుకుని రైతులను సంఘటితం చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని అన్నారు. అనంతరం ములకలపల్లి సర్పంచ్ చదువు అన్నారెడ్డి తల్లిదండ్రులు ప్రమీల, లక్ష్మారెడ్డి జ్ఞాపకార్థం తన సొంత ఖర్చులతో (రూ.3లక్షలతో) కైలాస రథం వాహనాన్ని కొనుగోలు చేసి ఎమ్మెల్యే ప్రారంభించి గ్రామ పంచాయతీకి అప్పగించారు. అలాగే గురుకుల సీట్లు సాధించిన బండారి అక్షయ, గాదం అభినవ్, సిద్దు, హేశ్వంత్, అను విద్యార్థులను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి, జెడ్పీటీసీ జోరుక సదయ్య, స్థానిక సర్పంచ్ అన్నారెడ్డి, ఎంపీటీసీ చదువు రాంచంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, ఉపసర్పంచ్ వేముల శివరాజ్, ఎంపీడీఓ క్రిష్ణవేణి, ఎంపీఓ వినోద్‌కుమార్, ఏఓ సురేందర్‌రెడ్డి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

తెలంగాణ ప్రభుత్వమే రైతు ప్రభుత్వం

భూపాలపల్లి రూరల్: తెలంగాణ ప్రభుత్వమే రైతు ప్రభుత్వమని, రైతుల కోసం చేపట్టిన సంక్షేమపథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచానని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని శ్యామ్ నగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అకాల వర్షాలతో గత ఏడాది దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం అందిస్తున్న పంట నష్ట (ఇన్‌పుట్ సబ్సిడీ) 263 మంది రైతులకు 320 ఎకరాలకు గాను రూ.17,28000ల చెక్కులను ఎమ్మెల్యే రైతులకు అందించారు. గ్రామానికి చెందిన ఇద్దరికి కల్యాణలక్ష్మీ చెక్కులను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతిరావు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

మహదేవపూర్: ఈనెల 2 నుంచి 30 వరకు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జెడ్పీ డిప్యూటీ సీఈఓ రఘువరన్, ఎంపీపీ రాణిభాయి అన్నారు. ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం మండల స్థాయి , క్లస్టర్, గ్రామస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. నేడు (శుక్రవారం) తెలంగాణ రైతు దినోత్సవం, రైతు వేదికల కేంద్రంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఎంపీపీ మాట్లాడుతూ ప్రతీ గ్రామం నుంచి 50 మంది కంటే పై స్థాయిలో రైతులు వారి గ్రామపంచాయతీకి కేటాయించిన రైతు వేదికలకు ఒక పండుగ వాతావరణంలో హాజరయ్యేలా గ్రామ స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో జెడ్పీటీసీ అరుణ, పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతయ్య, ఎంపీడీఓ రవీంద్రనాథ్, క్లస్టర్ లెవల్ అధికారులు, ఏపీఓ రమేష్, ఐకేపీ ఏపీఎం రవీందర్, ఏఓ ప్రభావతి, పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశం

మొగుళ్లపల్లి: దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎంపీపీ యార సుజాత అన్నారు. గురువారం ఉత్సవాల నిర్వహణ, రైతు దినోత్సవంపై మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు. ప్రజా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు శైలజ, సునిత, జడ్పీటిసి జోరుక సదయ్య, తహసీల్దార్ సమ్మయ్య, ఎంపిడివో క్రిష్ణవేణి, ఎంపివో వినోద్‌కుమార్, ఏపీఎం రవివర్మ, ఏపీఓ కుమారస్వామి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి

● మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

మహాముత్తారం: అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని స్థంభంపల్లి (పీపీ)గ్రామంలోని ఐకేపీ సెంటర్‌ను ఆయన సందర్శించి రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి రైతుల సమస్యలను వివరించారు. తరుగు పేరుతో ధాన్యాన్ని ఎక్కువ తూకం వేస్తున్నట్లు రైతులు తమ దృష్టికి తీసుకొచ్చారని టార్పాలిన్ల కవర్లు రైతులకు అందుబాటులో ఉంచాలని, ధాన్యాన్ని తూకం వేసిన వెంటనే రైతులకు ట్రక్ షీట్‌ను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. ఎమ్మెల్యే వెంట పీసీసీ సభ్యులు బెల్లంకొండ కిష్టయ్య, కాంగ్రెస్ మాజీ మండలా ధ్యక్షుడు లింగమల్ల దుర్గయ్య, నాయకులు ఉన్నారు.



రైతుల సమస్యలను ఫోన్‌లో కలెక్టర్‌కు వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

కాటారం : మండలంలోని గారేపల్లి శ్రీభక్తాంజనేయ విగ్రహ పునః ప్రతిష్ఠాపన కార్యక్రమంలో గురువారం మంథని ఎమ్మెల్యే, ఏఐసీసీ సెక్రటరీ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, వర్షాలు సకాలంలో పడి రైతులకు పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.

క్రీడాకారులకు ఘన సన్మానం

మొగుళ్లపల్లి: మే 27 నుంచి 29 వరకు జరిగిన జాతీయ స్థాయి షూటింగ్ బాల్‌పోటీల్లో పాల్గొన్న జె.సుశాంత్, డి.విజయ్, సీఎం కప్ 2023లో భాగంగా మే 28 నుంచి 31 వరకు హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారిణులు ఎం.ఐశ్వర్య, ఎస్.అక్షయ, ఆర్.పూజ, ఎస్.శ్రీనిత, ఆర్.నవ్య, వి. అక్షయలను గురువారం మండలంలోని మొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీడీఓ క్రిష్ణవేణి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు కూడా ఉన్నత స్థాయికి ఎదగడానికి దోహదపడతాయన్నారు. క్రీడలు శారీరక వికాసంతో పాటు మానసిక వికాసం, క్రీడాస్ఫూర్తితో గెలుపోటములను సమానంగా తీసుకోవడంతో జీవితంలో ఏర్పడే సమస్యలను సులభంగా సాధించి తట్టుకోగల శక్తి ఏర్పరచుకోవచ్చన్నారు. విజయాలు సాధించుటకు వారిని తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయుడు గుండెల్లి రాజయ్యను అభినందించారు. అదేవిధంగా పదవ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన బి.శ్రావ్య, జి.రామ్‌చరణ్‌లను అభినందించారు. కార్యక్రమంలో ఎంపీఓ వినోద్‌కుమార్, సర్పంచ్ నరహరి పద్మ, పాల్గొన్నారు..

ధాన్యం తరలించడంలో అలసత్వం

చిట్యాల: మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్య కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యం తరలించడంలో అధికారుల అలసత్వంతోనే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నైన్‌పాకలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించారు. అనంతరం అక్కడి రైతులతో మాట్లాడారు. సెంటర్ వద్ద కనీస సౌకర్యాలు లేక పోవడం సరైంది కాదన్నారు. ఇరవై రోజులు అవుతున్న రైతులు తెచ్చిన ధాన్యం కాంటాలు కాకపోవడం అధికారుల నిర్లక్ష్యమన్నారు. ఆమె వెంట బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, రఘు, బుగులయ్య, వివేక్, మహేష్, రాజేష్, రైతులు పాల్గొన్నారు.



బాధితులకు చెక్కుల అందజేత

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని దామరంచపల్లిలో ఇటీవల కురిసిన గాలి వానలకు 38 ఇండ్లు నేలమట్టం కాగా బాధిత కుటుంబాలకు గురువారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రభుత్వం నుంచి మంజూరైన పరిహారం చెక్కులను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా కృషి చేస్తానని మాట ఇచ్చానన్నారు. అలాగే అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను సైతం అధికారులు నమోదు చేస్తున్నారని త్వరలోనే రైతులకు పంట నష్టపరిహారం కూడా అందించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, ఉమేష్‌గౌడ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు ఉన్నారు.



మహాసభను విజయవంతం చేయాలి

చిట్యాల /కాటారం: వరంగల్ నగరంలో ఈ నెల 4న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ అంబాల చంద్రమౌళి, జిల్లా కన్వీనర్ గట్ల రాజన్న పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ వంద రోజుల్లో ఏబీసీడీ వర్గీకరణను సాధించి పెడతామని హామీ ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ చేయలేదన్నారు. కార్యక్రమంలో చిట్యాల మండల ఇన్‌చార్జ్ రాజేందర్, ఎంఎస్పీ యువసేన జిల్లా నాయకులు మంద తిరుపతి, మండల కన్వీనర్ నేరెళ్ల ఓదెలు పాల్గొన్నారు.



ఫిష్ బ్రీడింగ్ పనుల పరిశీలన



కూలీలకు సూచనలు ఇస్తున్న హరీశ్

మల్హర్: మండలంలోని తాడిచర్ల పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో చేపడుతున్న ఫిష్ బ్రీడింగ్ పనులను ఏపీఓ గిరి హరీశ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఫిష్ బ్రీడింగ్ కొలతల గూర్చి కూలీలకు వివరించారు. ఫిష్ బ్రీడింగ్ తీయడంతో చేపల పెంపకానికి అనుకూలంగా ఉంటుందని వివరించారు. చెరువు మట్టిని రైతులు పొలాలకు వేసుకుంటే పంట దిగుబడి అధికంగా వస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మేడగాని రాజయ్య, మేట్స్ కిష్టయ్య, రమేష్, కూలీలు పాల్గొన్నారు.



ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజాగర్జన

మొగుళ్లపల్లి:ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ ప్రజాగర్జన యాత్రను చేపట్టిందని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ నబీ అన్నారు. ఈ నెల 11న కొత్తగూడెంలో ప్రకాష్ స్టేడియంలో జరగబోయే ప్రజా సమస్యల పరిష్కారానికై జరిగే ప్రజాగర్జనను విజయవంతం చేయాలని ఎండీ. నబీ, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నిమ్మల రాజయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గురువారం ప్రజాగర్జన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు రాజయ్య, జిల్లా సమితి సభ్యుడు మహేందర్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి సుదమల్ల స్వామి చేరాలు, వేముల సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మల్హర్: ఈనెల 10న జయశంకర్ భూపాలపల్లి జిల్లా జేఎఫ్‌సీఎం భూపాలపల్లి కోర్టులో నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన జీవనం గడిపేందుకు కక్షిదారులు రాజీకాదగ్గ కేసులు ఏమైన ఉంటే లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని ఎస్సై సూచించారు. యాక్సిడెంట్, తగాదా, చీటింగ్, చిట్స్‌ఫండ్, భూతగాదా కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు రాజీ కుదుర్చుకొని కేసును క్లోజ్ చేసుకోవచ్చని వెల్లడించారు. ఫిర్యాదుదారుడు, నేరస్తుడు ఇద్దరు ఆధార్‌కార్డులతో కోర్టుకు రావాలని పేర్కొన్నారు.



పండుగలా ఉత్సవాలు నిర్వహించాలి

పలిమెల : రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పండుగలా నిర్వహించాలని ఎంపీపీ బుచ్చక్క, ఇన్‌చార్జ్ మండల స్పెషల్ ఆఫీసర్ ప్రసాద్ సూచించారు. గురువారం మండలంలోని అన్ని శాఖల అధికారులతో ఉత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై వారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉత్సవాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో అధికారులు, సర్పంచులు, కార్యదర్శులు భాగస్వాములై సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రకాష్‌రెడ్డి, సర్పంచులు, ఏపీఓ సునీత, ఏపీఎం రవికుమార్, ఏఈఓ పృథ్వీ, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

చిట్యాల: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన స్నేహితుడికి బాల్యమిత్రులు అండగా నిలిచారు. స్నేహంలోనే కాదు ఆపదలో కూడా అండగా ఉంటామని నిరూపించారు. మండలంలోని కైలాపూర్‌కు చెందిన తాత రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలపాలై చికిత్స అనంతరం ఇంటికి వచ్చాడు. విషయం తెలుసుకున్న తోటి మిత్రులు కలిసి పరామర్శించారు. తలోకొంత పోగు చేసి రూ.12వేలు ఆర్థికసాయం అందించి అండగా నిలిచారు.



ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

భూపాలపల్లి రూరల్ : ఈనెల 4న జిల్లా కేంద్రంలోని బస్టాండ్ దగ్గర చైతన్య మహిళా డిగ్రీ కాలేజి భవనం ఎదుట తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు రాంనేని రవీందర్, నలిమెల సదయ్య, బోళ్ల రాజు, కిరణ్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా నూతన పెరిక కుల సంఘం అధ్యక్షుల ఎంపిక ఉంటుందన్నారు. సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. జిల్లాలోని వివిధ గ్రామాల్లో ఉన్న పెరిక కుల పెద్దలు, గ్రామ శాఖ, పరపతి సంఘం ముఖ్యులు హాజరు కావాలని కోరారు.

అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

టేకుమట్ల: మండలంలోని బూర్నపల్లిలో ఏర్పాటు చేసిన ఇసుక క్వారీ నుంచి అక్రమ ఇసుక రవాణాను సంబంధిత అధికారులు అడ్డుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ అన్నారు. గురువారం బూర్నపల్లి ఇసుక క్వారీని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తున్నారని, పగలు, రాత్రి తేడా లేకుండా రవాణా చేస్తున్నారని ఆరోపించారు. ఆయన వెంట నాయకులు శ్రీకాంత్ పాణి, నాంపెల్లి వీరేశం, కిరణ్, వైనాల రవి, తదితరులు ఉన్నారు

మడికొండకు తరలిన రెడ్డి కులస్తులు



చిట్యాల: హన్మకొండ జిల్లా మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన రెడ్ల ఆత్మీయ సమ్మేళనానికి మండలంలోని జడలపేటతో పాటు వివిధ గ్రామాలకు చెందిన రెడ్డి కులస్తులు తరలివెళ్లారు. తరలిన వారిలో రాష్ట్ర రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ కార్యదర్శి కామిడి సతీష్‌రెడ్డి, సర్పంచ్ కామిడి రత్నాకర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల కోమల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుడి విజేందర్‌రెడ్డి, కంచర్ల నర్సిరెడ్డి, కర్రు ప్రతాప్‌రెడ్డి, రాజి రెడ్డి, మహేందర్‌రెడ్డి, వీరారెడ్డి, మధుకర్‌రెడ్డి, అశోక్ రెడ్డి, రఘురెడ్డి, రాజి రెడ్డి, మహేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

